# ECHO OF HIS CALL

## ప్రతిధ్వనించు పిలుపు

TELUGU

ECHO OF HIS CALL 1969-2019 GOLDEN JUBILEE

REACHING NATIONS

*India's National Spiritual Newspaper*

₹ 10/-

Published monthly in ENGLISH, TAMIL, MALAYALAM, TELUGU, HINDI, KANNADA, MARATHI, BENGALI, GUJARATI, ODIYA, ASSAMESE, PUNJABI, NEPALI, URDU, SINHALA & AFRIKAN

Editor : S. SAM SELVA RAJ | 16 Languages | Associate Editor: Bro. N. Mohan Babu

Vol. XXIX | YEAR OF OUR LORD JESUS CHRIST, APRIL 2024 | NO. 05


## THE HOLY BIBLE

**Please memorize this portion**

**కీర్తనలు 34:1-10**

1. నేనెల్లప్పుడు యెహోవాను సన్నుతించెదను. నిత్యము ఆయన కీర్తి నా నోట నుండును.
2. యెహోవానుబట్టి నేను అతిశయించుచున్నాను. దీనులు దానిని విని సంతోషించెదరు.
3. నాతో కూడి యెహోవాను ఘనపరచుడి మనము ఏకముగా కూడి ఆయన నామమును గొప్ప చేయుదము.
4. నేను యెహోవాయొద్ద విచారణచేయగా ఆయన నాకుత్తరమిచ్చెను నాకు కలిగిన భయ-ములన్నిటిలోనుండి ఆయన నన్ను తప్పించెను.
5. వారు ఆయనతట్టు చూడగా వారికి వెలుగు కలిగెను వారి ముఖము లెన్నడును లజ్జింపక-పోవును.
6. ఈ దీనుడు మొఱ్ఱపెట్టగా యెహోవా ఆలకించెను అతని శ్రమలన్నిటిలోనుండి అతని రక్షించెను.
7. యెహోవాయందు భయభక్తులు గలవారి చుట్టు ఆయనదూత కావలియుండి వారిని రక్షించును.
8. యెహోవా ఉత్తముడని రుచి చూచి తెలిసికొనుడి ఆయనను ఆశ్రయించు నరుడు ధన్యుడు.
9. యెహోవా భక్తులారా, ఆయనయందు భయ-భక్తులు ఉంచుడి. ఆయనయందు భయభక్తులు ఉంచువానికి ఏమియు కొదువలేదు.
10. సింహపు పిల్లలు లేమిగలవై ఆకలిగొనును యెహోవాను ఆశ్రయించువారికి ఏ మేలు కొదువయైయుండదు.

# మిమ్ములను విడిపించుటకు రక్షకుడు ఉన్నాడు! భయపడవద్దు!!

## THERE IS A SAVIOUR TO DELIVER YOU! DO NOT FEAR!!

సహోదరి. జెసి వీణ శ్యామ్



మన ప్రభువు అంతేకాకుండ మనకు రక్షకుడు, ఈ దినములలో మనలను నడిపించువాడు. బైబిల్ దినములలో, ఇదే ప్రభువైన దేవుడు ప్రజల మొఱ్ఱలను విన్నాడు, వారి విజ్ఞాపనలను విన్నాడు, సమస్త ప్రమాదములనుండి వారిని రక్షించాడు మరియు వారికి రక్షణను అనుగ్రహించాడు. బైబిలులో ఉదహరించబడిన వ్యక్తుల ద్వార కొంతమంది ప్రజలను ఏ విధముగా రక్షించాడో మనము అన్వేషిద్దాము.

### 1. మోషే!

ఏ విధముగా మోషే ఇశ్రాయేలు ప్రజలను రక్షించాడు మరియు ఎటువంటి పరిస్థితులనుండి రక్షించాడో మొదట మనము పరీక్షిద్దాము. నిర్గమకాండము 2వ అధ్యాయము మోషే పుట్టుకను గురించి మనకు తెలియజేస్తుంది. యోసేపు కారణమున, ఇశ్రాయేలు ప్రజలు ఆదిలో ఐగుప్తులో స్వాతంత్ర్యమును ఆనందించారు.

తరువాయి భాగము 3వ పేజిలో




ప్రతిధ్వనించు పిలుపు

**క్రిస్టియన్ యూట్యూబ్ ఛానెల్!**

పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారితో కలసి ప్రార్థించు అవకాశమును !

5 నిమిషముల వర్తమానము మరియు ప్రార్థన!!

ఇంగ్లీషు, హిందీ, తమిళ్ మరియు తెలుగు

ప్రతి దినము- ఉదయము 2 గంటలకు.

తమిళ్ ఆదివారపు కార్యక్రమము- ఉదయము 8 : 30 నిమిషములకు.

# ECHO OF HIS CALL - (1969-2019 GOLDEN JUBILEE YEAR)

## *from your dearly beloved brother...*





... యెహోవా నీకు ఆధారమగును నీ కాలు
చిక్కుబడకుండునట్లు ఆయన నిన్ను కాపాడును
- సామెతలు 3 : 26.

### మా మిషన్ విధానము

ఆది అపొస్తలుల మరియు పూర్వీకుల బోధనలను ఎటువంటి మార్పు లేకుండ ప్రస్తుత తరమునకు మేము పూర్తి వివరణలతో బోధింపబద్ధులమైయున్నాము. ఇది అవసరమైన గడియయై ఉన్నది.

క్రీస్తునందు ప్రియమైన సహోదర మరియు సహోదరీమణులకు,

మన ప్రభువు మరియు రక్షకుడైన యేసుక్రీస్తు యొక్క మహిమగల నామములో మీకు శుభములు తెలియజేయుచున్నాము!

పలురకములైన మా పరిచర్యల విషయములో అనగా 16 భాషలలో ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికల ప్రచురణ, ప్రతిధ్వనించుపిలుపు యూట్యూబ్ 4 భాషలలోని చానెళ్లు, బైబిల్‌కోర్- మూల బైబిల్ కరస్పాండెన్స్ కోర్సులు ముడు భాషలలో, 2 భాషలలో వేదాంత కరస్పాండెన్స్ కోర్సులు, మూడు ప్రదేశములలో నెహెమ్యా బైబిల్ కళాశాలలు, సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల (గ్రామ ఆంగ్ల ఉన్నత పాఠశాల), ప్రధాన సంఘము, శాఖ సంఘములు మరియు ముద్రణా యంత్రము అను మొదలగు విషయములలో మేము ప్రతిస్పందనను పొందుకొనుటకు ఎంతగానో సంతోషించుచున్నాము. ప్రపంచమునకు సువార్తను ప్రకటించడములో మేము చురుకుగా పాలుపంపులు పొందుకొనుచున్నాము. మేము నిజముగా మీ సహకారము మరియు దయను మెచ్చుకొనుచున్నాము, మరియు మేము ఆసక్తితో మీ ప్రతిస్పందనకొరకు ఎదురుచూచు చున్నాము.




*Annual Day of St. Paul's Matriculation School*

మార్చి 02వ తేది 2024న మా సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల వార్షికోత్సవ దిన ఉత్సవముల సఫలతను తెలియజేయుటకు మేము ఎంతగానో సంతోషించుచున్నాము. ఈ కార్యక్రమ సందర్భముగా విధ్యార్థులు వారి తలాంతులను ప్రదర్శించారు, మరియు ఆ కార్యక్రమమునకు అనేకులైన తలిదండ్రులు, పిల్లలు మరియు చుట్టు ప్రక్కల ప్రదేశములనుండి నివాసులు హాజరయ్యారు. అది కన్వెన్షన్‌ను మరియు విడుదల సభను పోలియుండెను, మరియు మీ నిరంతర ప్రార్థనలకొరకై మేము మీకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాము.

మా సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల క్యాంపస్ వద్ద మార్చి 03, 2024న ప్రత్యేకమైన పిల్లల మరియు యౌవనస్థుల ర్యాలీకి మేము ఆతిథ్యము ఇచ్చాము. ఈ కార్యక్రమమునకు దాదాపు 100 మంది హాజరయ్యారు, ఇందులో ప్రత్యేకపాటలు, సాక్ష్యములు మరియు వర్తమానములు ఉండెను.

ఆదివారపు కార్యక్రమముల తరువాత ప్రతి ఆదివారము మేము యౌవన పిల్లలతో క్రమముగా కలుస్తాము. ఈ పిల్లలు దేవుని మార్గములో పెరిగారు.



*Special Children and Youth Rally*


HON. EDITOR-IN-CHIEF
Rev. Angeline S. Kumari, M.A., M.Sc., M.Ed.
HON. MANAGING EDITOR
Pastor Alex Samson Sam, B.Th., M.Div.
GENERAL MANAGER
Bro. N. Prakasam, M.A., M.Sc.(C&P), PGDHRM, MBA.
ADMINISTRATION
Sis. Jesy Veena Sam
Adv. K. Puratchivendan, M.Com., C.A., B.L.
Dr. P.E.R. Premchand, M.Sc., M.A., M.Ed., Ph.D.
Dr. C.G.S. Baburao, B.Tech., M.Tech. (DM), Ph.D.
Dr. Rabinder Boaz, M.S. (CMC)
EDITORIAL BOARD
Dr. Serena Bevin, M.A., M.Phil., B.Ed.
Sis. Sajini Cherian
Sis. L. Mariya Anjalin, M.A., M.Sc., B.Ed.
Rev. Dr. K.R. Rajasekaran



EDITOR, PUBLISHER & PRINTER
Pastor S. SAM SELVA RAJ
Echo of His Call Printers
10, Mohammed Abdullah 2nd Street,
Chepauk, Chennai- 600 005, India.
Phone : (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766
Cell : (+91) 98410 71852, 98412 71858 95661 31858
E.MAIL
sam@echoofhiscall.org
biblecor@yahoo.co.in
WEBSITES
www.echoofhiscall.org
www.stpaulsmatriculation.com
YOUTUBE CHANNEL
Echo of His Call


Our Ministries: ECHO OF HIS CALL Monthly Magazines (16 languages) · BIBLECOR - Postal Courses (3 languages) · YouTube Ministry · Online Courses · Theological Correspondence Courses (2 languages) · Church Planting · Nehemiah Bible Colleges · Gospel Printing Press · Great Commission Partners · St. Paul's Matriculation School · Crusades · Community Development



*Prayer for students appearing Public Examination*

మా సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల మరియు హిందీ మరియు తమిళ్ భాషలలో నెహెమ్యా బైబిల్ కళాశాలల కొరకు మేము అధిక విద్యార్థులను అక్కఱగా కలిగియున్నాము. అదనముగా, 16 భాషలలోని ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికకొరకు మేము అత్యధిక చదువరులను అక్కఱగా కలిగియున్నాము. దయచేసి మీ స్నేహితులు మరియు బంధువుల యొక్క చిరునామాలను మాకు పంపించండి, అప్పుడు మేము ఉచితముగా వారికి వారి స్వంత భాషలలో ప్రతిధ్వనించుపిలుపు మాసపత్రికను పంపించగలము. అంతేకాకుండ మేము ఉర్దు భాషలో ప్రతిధ్వనించుపిలుపు కొరకు అధిక చదువరులను అక్కఱగా కలిగియున్నాము. మీ సహాయము చిన్నగా లేదా పెద్దగా ఏ విధముగా ఉన్నను, ఎంతగానో మెచ్చుకొనబడును మరియు మీరు దేవునిచేత ప్రతిఫలమును పొందుకుంటారు.

మేము ప్రపంచములోని అన్ని దేశాలలో సమాధానము మరియు సఫలత కొరకు నిరంతరము ప్రార్థించుచున్నాము. ప్రత్యేకముగా, మేము భారతదేశముయొక్క ఆత్మసంబంధమైన సఫలతకొరకు ప్రార్థించుచున్నాము. మేము దేవుని ఆశీర్వాదములు మీమీద, మీ కుటుంబముమీద, మరియు మీ



*Nehemiah Bible College Board Meeting*

మా నెహెమ్యా బైబిల్ కళాశాల ఉద్యోగస్థులు ప్రతినెల చైర్మన్‌యైన రెవ. యమ్. ముత్తు మరియు నూతనముగా ప్రవేశించిన మా సీనియర్ ప్రిన్సిపాల్ రెవ. జె. జాన్ రాజరత్నమ్ అను వారి నాయకత్వము క్రింద అభివృద్ధి మరియు నిరంతర కార్యక్రమములకొరకు చర్చించు విషయమై కూడుకొంటారు.

మీ ఈమెయిళ్ళు, ఉత్తరములు, ఫోన్‌కాల్స్‌ను స్వీకరించుటకు ప్రభువునందు మేము ఎల్లప్పుడు శ్రద్ధ వహిస్తాము, ఆత్మసంబంధమైన యుద్ధములో ముందుకు సాగుటకు ఇవి మాకు బలమును ఇస్తాయి. మేము మా కార్యాలయ సిబ్బంది, సంఘసభ్యులు, ఉపసంపాదకులు, కాపరులు, సువార్తికులు, మా చిన్నపిల్లల సండేస్కూలు విద్యార్థులు, గ్రామ ఉన్నత పాఠశాల మరియు బైబిల్ కళాశాలలు, ముద్రణాయంత్రము ఉద్యోగులు, కార్యాలయ సిబ్బంది, అదే విధముగా మా కుటుంబ సభ్యులు అను మొదలగువారికొరకు మీ ప్రత్యేక ప్రార్థనలను మేము కోరుకొనుచున్నాము. అనేకమంది పనివారు శారీరకముగా ఆరోగ్యవంతులుగా లేరు, దయచేసి వారిని మీ ప్రార్థనలలో జ్ఞాపకము చేసుకొనండి.

సమృద్ధిగా దేవుడు మిమ్ములను ఆశీర్వదించునుగాక.

క్రీస్తుయేసునందు మీ సేవకులు

పాస్టర్. అలెక్స్ శ్యాంసన్ శ్యామ్
పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్
(+91) 98412 71858 / 98410 71858, E.mail : sam@echoofhiscall.org

## ముఖ్య గమనిక. ప్రతిధ్వనించుపిలుపు చదువరులు

మా ఐదు నిమిషాల ప్రతిధ్వనించుపిలుపు యూట్యూబ్ వర్తమానములను ప్రతిరోజు తెల్లవారుజామున 2గంటలనుండి తమిళ్, తెలుగు, ఇంగ్లీషు మరియు హిందీ భాషలలో ప్రసారము చేయుచున్నాము. వర్తమానములను చూడటము చేత దేవుని కృపను మీరు పొందుకొనగలరు.

అంతేకాకుండ, నా మొబైల్ నంబర్లను మీ మొబైల్ ఫోన్లలో సేవ్ చేసుకొనుము (+91) 98410 71858, (+91) 98412 71858 ( వ్యక్తిగతమైన)

- పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్

1వ పేజి తరువాయి భాగము

ఏదిఏమైనా, వారు తరువాత అదే దేశములో బానిసలయ్యారు, కఠినమైన బాధకు మరియు గొప్ప ఇబ్బందులకు గురిచేయబడ్డారు. వారు వారి పొరపాట్లను గ్రహించి ప్రభువుకు మొఱ్ఱపెట్టారు.

ఇశ్రాయేలీయులు ఐగుప్తులో 400 సంవత్సరాలు దాసులుగా ఉందురని ప్రభువు అబ్రాహా-మునకు ముందే తెలియజేశాడు (ఆదికాండము 15 : 13). ఆదికాండము 15 : 16 నందు, ఈ విధముగా ప్రవచించ-బడినది, నీ నాలుగవ తరమువారు ఇక్కడికి మరల వచ్చెదరని నిశ్చయముగా తెలిసికొనుమని అబ్రాముతో చెప్పెను, ప్రభువు తన వాగ్దానము విషయములో నమ్మదగినవాడు కాబట్టి ఇశ్రాయేలీయుల ప్రార్థనలను విన్నాడు.

వారు బాధను భరించలేక ప్రభువుకు ఈ విధముగా మొఱ్ఱపెట్టారు - ఓ ప్రభువా! మా పట్ల కనికరము చూపుము మరియు ఫరో చెడు హస్తములనుండి మమ్ములను రక్షించుము. మా పితరులకు వాగ్దానము చేసిన దేశమును అనగా పాలు తేనేలు ప్రవహించు దేశమును మేము ఎప్పుడు స్వతంత్రించుకొందుము?

*******

## Kindly Pray!

2024 ఏప్రిల్ మరియు మే మాసములలో భారతదేశమంతట మా పరిచర్యల ద్వారా వేసవికాలపు విరామ బైబిల్ పాఠశాల నిర్వహించబడును. మేము మీ ప్రార్థనలను కోరుకొనుచున్నాము.

- సంపాదకుడు

మన ప్రభువును మనము స్వేచ్ఛగా ఎప్పుడు ఆరాధించగలము మరియు బలులను అర్పించుదుము?

తన ప్రజలను శోధనలకు అనుమతించు దేవుడు వారి సామర్థ్యమునకు మించి ఎప్పుడు శోధింపబడనియ్యడు ఆయన వారి మొఱ్ఱను వింటాడు. వారు దారి తప్పినప్పటికి, ఇశ్రాయేలీయులు మారు-మనస్సు పొంది కనికరము కొరకు మొఱ్ఱపెట్టినప్పుడు, ప్రేమగల ఆయన హృదయము వారి మొఱ్ఱను విని కనికరమును చూపాడు.

ఫరో బలమైన చేతిలోనుండి ఇశ్రాయేలీ-యులను విడిపించుటకు ప్రభువు మోషేను విమోచకుడిగా ఏర్పరచుకున్నాడు. మోషే, తల్లి గర్భములో ఉన్నప్పుడే రక్షకునిగా నియమించబడ్డాడు (కీర్తనలు 139 : 16), రెండు సంవత్సరముల లోపు ఉన్న మగ పిల్లలందరిని చంపాలని ఆజ్ఞ ఇవ్వబడినప్పుడు ఆశ్చర్యరీతిలో ఐగుప్తు దేశమందు కాపాడబడ్డాడు. మోషే మూడు నెలల వరకు అతనిని దాచిపెట్టి కాపాడినది, ఆ తరువాత అతనిని దాచిపెట్టుటకు ఎంతమాత్రము సాధ్యము కాలేకపోయినది. తరువాత ఆమె జమ్ముతో చేయబడిన పెట్టెలో అతనిని ఉంచి నైలునదిలోనికి ఆ పెట్టెను విడిచిపెట్టినది, ఆ నైలు మొసళ్లతో నిండినది అని పేరు గాంచినది.

ఫరో యొక్క రాజ భవనములో యువరాజుగా పెరిగాడు, తరువాత మోషే అకస్మాత్తుగా ఐగుప్తీయుని చంపి మరియు తాను హెబ్రీయుడనని గుర్తించిన తరువాత అరణ్యములోనికి పారిపోయాడు. దేవుడు 40 సంవత్సరాలు కాపరిగా ఉన్న సమయములో అతనికి ఒక దర్శనమును అనుగ్రహించి తన యొద్దకు ఆకర్షించు-కున్నాడు.

అగ్నిచేత కాలిపోని ఆకులతో ఉన్న మండుచున్న పొదను మోషే చూశాడు, ఈ పొద మోషే దాని దగ్గరికి వచ్చి చూచునట్లు అతనిని నడిపించినది ఏలయనగా అది ఒక అసాధారణమైన సంఘటన. మొక్కలు మరియు ఆకులు కాలిపోలేదు, అయితే పొద మండుచుండెను. అతడు దగ్గరికి వచ్చినప్పుడు, దేవుడు మోషే మోషే అని పిలిచాడు, నేను ఇశ్రాయేలు ప్రజల మొఱ్ఱను విన్నాను కావున నీవు ఐగుప్తులో ఫరో దగ్గరికి వెళ్లి అతనితో మాట్లాడి ఇశ్రాయేలీయులను అక్కడినుండి విడిపించి కనాను దేశమునకు వారిని నడిపించాలి అనగా అబ్రాహాము మరియు ఇస్సాకులకు వాగ్దానము చేసిన దేశమునకు వారిని నడిపించాలి. ఈ కార్యమును నేను నీకు అప్పగించెదను.

ప్రారంభములో వెనుకంజవేసి, మోషే ప్రశ్నలను లేవనెత్తాడు, అవిశ్వాసమును తెలియపరచాడు, మాట నేర్పరిని కాను మరియు నోటి మాంద్యము మరియు నాలుక మాంద్యము గలవాడను అని చెప్పాడు. ఇవన్ని ఉన్నప్పటికి, దేవుడు ఫరో దగ్గరకు వెళ్లుము నేను నీతో ఉన్నానని నిశ్చయముగా చెప్పుచున్నాననెను. మీ సహోదరుడైన అహరోనును తీసుకొని వెళ్లి మాట్లాడుము.

దేవుడు మనలను ప్రత్యేకమైన మార్గములలో నడిపించుచున్నప్పుడు లేక స్వార్థపు ఆలోచనల కారణమున కొన్ని కార్యములను నిషేధించుచున్నప్పుడు కొన్ని సమయములలో మనము మోషేవలె సాకులను తెలియజేయుచున్నాము.

మోషే, ఏదిఏమైనప్పటికి, చివరకు దేవునికి లోబడి, దానత్వమునుండి ఇశ్రాయేలీయులను విడిపించుటకు ఎన్నుకొన్నాడు. స్నేహితునితో మాట్లాడి-నట్లు ప్రభువు మోషేతో ముఖాముఖిగా మాట్లాడాడు (నిర్గమకాండము 33:11). ప్రభువు చేత ఏర్పరచబడిన మోషే అద్భుతములను మరియు ఆశ్చర్యకార్యములను చేయుచు ఎఱ్ఱసముద్రము ద్వార ప్రజలను ఐగుప్తు దేశములోనుండి బయటికి నడిపించాడు.

మనము దీనిని మొదటి అధ్యాయమునుండి 14వ అధ్యాయమువరకు చూస్తాము. ఏదిఏమైనా, ఫరో ఇశ్రాయేలీయులను విడిపించిన తరువాత మరల వారిని వెంబడించునట్లు దేవుడు అనుమతించాడు. ఐగుప్తులో 430 సంవత్సరాల తరువాత (నాలుగు తరములు), ఇశ్రాయేలీయులు ఎఱ్ఱ సముద్రమును తమ ముందు చూశారు, మరియు తమ వెనుక వచ్చుచున్న ఫరోను మరియు అతని సైన్యమును చూశారు మరియు ఇరుప్రక్కల కొండలను చూశారు. అధైర్యమునకు గురియై, వారు మొఱ్ఱపెట్టారు.

మోషే, దేవుని సహాయమును వెదకి, ఆయన సూచనమేరకు ఎఱ్ఱసముద్రమును రెండుగా చేశాడు. మోషే తన కఱ్ఱను చాచినప్పుడు, ఇరుప్రక్కల నీళ్లు గోడవలె నిలిచెను మరియు ఇశ్రాయేలీయులు ఆరిన నేలమీద నడచునట్లు మార్గమును కలుగజేసెను. వెంబడించుచున్న సైన్యము సముద్రములో మునిగి-పోయెను, ఈ సంఘటన ప్రభువు యొక్క బలము మరియు మహిమను తెలియజేసినది.

ఇట్లు, మోషే రక్షకునిగా వ్యవహరించాడు, ఎఱ్ఱసముద్రమును రెండుగా చేయుట ద్వార దేవుని ప్రజలను విడిపించాడు.

## 2. ఒత్నియేలు

న్యాయాధిపతులు 3:1-11 వచనాలను మనము జ్ఞాపకము చేసుకొన్నట్లయితే, ఇశ్రాయేలీయులు అద్భుతములను చూచినప్పటికి, కనాను దేశములో ఇతర దేవతలను సేవించుట ద్వార మాటిమాటికి పాపములో పడ్డారు. యెహోవా కోపము ఇశ్రాయేలీయులమీద నుండగా ఆయన మెసపొటోమియా రాజైన కూషన్రిషా-తాయిము చేతులకు అప్పగించగా వారు ఎనిమిది సంవత్సరములు అతనికి దాసులైరి.

తరువాయి భాగము 6వ పేజిలో


नहेम्याह बाइबल कॉलेज
रेसिडेन्शल कॉलेज, चेन्नई।

माध्यम: हिन्दी

सदस्यता के लिए पंजीकृत उम्मीदवार - ATA

सुविख्यात अंतर्राष्ट्रीय मसीही अगुवे तथा पिछले 54 वर्षों से सेवारत वरिष्ठ पासवान

Certificate in Ministry
Diploma in Theology

योग्यता 10 वी या अधिक
जल्दी करें!

Contact : The Chairman, Nehemiah Bible College.
10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA.
Phone : (+91-44) 2852 8282, Cell : (+91) 98410 71852 / 95661 31858
E.mail : sam@echoofhiscall.org / Website : www.echoofhiscall.org
★ ऑनलाइन कक्षाएं उपलब्ध हैं ★

GREAT COMMISSION PARTNERS

ECHO OF HIS CALL MINISTRIES
SINCE 1969

# యేసుక్రీస్తు యొక్క గొప్ప ఆజ్ఞను గైకొనుటలో పాలిభాగస్తులు

భరించుటకు (గలతీ 6:2), పాలుపొందుట (రోమా 12:13) మరియు ప్రజ్వలింప చేయుట (2తిమోతి 1:6)

ప్రార్థనా మనవులు

## ఏప్రిల్ 19 2024 నుండి మే 18 2024 వరకు

(ఈ భాగమును బయటకు తీసుకొని, దానిని మడిచి మీ పరిశుద్ధ గ్రంథములో పెట్టుకొని ఎడతెగక ప్రార్థించండి)

## ✝ వీటివిషయమై దేవుని స్తుతించుడి.....

ఏప్రిల్ 19. మా సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల విద్యార్థులు 10వ తరగతి ప్రభుత్వ పబ్లిక్ పరీక్షలను విజయవంతముగా పూర్తిచేసుకోవడానికి ఆశీర్వదించినందుకు.

ఏప్రిల్ 20. మా సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల, నెహెమ్యా బైబిల్ కళాశాల మరియు బైబిల్ కరస్పాండెన్స్ కోర్సులమీద ఆయన ఆశీర్వాదములనుబట్టి

ఏప్రిల్ 21. మా ప్రతిధ్వనించు పిలుపు పరిచర్యల సిబ్బంది మరియు వారి కుటుంబములను కాపాడుచున్నందుకు.

ఏప్రిల్ 22. మా ప్రార్థన భాగస్వాములు, సబ్‌స్క్రైబింగ్ భాగస్వాములు, విశ్వాస భాగస్వాములు, జీవిత భాగస్వాములు మరియు గ్రేట్ కమీషన్ భాగస్వాములు మరియు వారి కుటుంబములపైన దేవుని కృపను బట్టి

ఏప్రిల్ 23. మా సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల వార్షికోత్సవ దినము మార్చి 02, 2024న నిర్వహించబడినది దీనిపై దేవుడు ఆశీర్వాద-ములను కుమ్మరించినందుకు.

ఏప్రిల్ 24. మా పరీక్ష ప్రార్థన కూడిక మరియు యౌవనుల కార్యక్రమములు మార్చి03,2024న నిర్వహించబడ్డాయి, వీటిని దేవుడు ఆశీర్వదించినందుకు.

ఏప్రిల్ 25. మా సంఘ అన్ని కార్యక్రమములలో యౌవనులు ఆసక్తితో పాలుపంపులు పొందుకొనునట్లు వారిని ప్రోత్సహించుటలో ఆశీర్వదించినందుకు.

ఏప్రిల్ 26. సువార్త వినని అనేక భాషల ప్రజలను చేరుటకు దేవుడు మా ప్రతిధ్వనించు పిలుపు యూట్యూబ్ పరిచర్యను ఆశీర్వదించాడు.

ఏప్రిల్ 27. మా అన్ని సంఘాలు, సండేస్కూలు, యౌవనస్థులు మరియు పాఠశాల పరిచర్యలన్నిటిమీద మేము ఆశీర్వాదములను పొందుకొన్నందుకు.

ఏప్రిల్ 28. మా నెహెమ్యా బైబిల్ కళాశాల గుర్తింపు కొరకు ఎ టి ఎ ( ఏషియా థియాలజికల్ అసోసియేషన్) వారు విజిటింగ్ ఇవాల్యుయేషన్ టీమ్‌గా దర్శించుటలో ఆశీర్వాదములనుబట్టి

ఏప్రిల్ 29. మా సీనియర్ పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ మరియు ఆయన కుటుంబమును సమస్త కీడు ప్రభావములనుండి కాపాడినందుకు.

ఏప్రియల్ 30. 16 భాషలలోని మా ప్రచురణలమీద అనగా మా ముద్రణా-యంత్రములో ముద్రించబడి మిషన్‌ఫీల్డులకు పంపించబడిన ప్రచురణలమీద ఆయన ఆశీర్వాదములను బట్టి.

మే 01. 2023-2024 ఆర్థిక సంవత్సరమును ఆశీర్వదించినందుకు

మే 02. మా ఉపసంపాదకులు, కో-ఆర్డినేటర్లు మరియు వారి కుటుంబములను ఆశీర్వదించినందుకు

మే 03. మిషన్ పనివారినుండి గొప్ప సమర్పణ విషయములో ఆశీర్వదించినందుకు

## ✝ వీటి కొరకు ప్రార్థించుము.....

మే 04. ఈ కాలములో ఎండలు అధికముగా ఉన్నందున దేవుడు ప్రజలను కాపాడునట్లు ప్రార్థించుము.

మే 05. ప్రపంచములోని తల్లులందరు నిస్వార్థముగా వారి పిల్లలను పెంచునట్లు

మే 06. ఇశ్రాయేలు, పాలస్తీనా, ఉక్రెయిన్ మరియు రష్యాలలో దేవుడు సమాధానమును తిరిగి తీసికొనివచ్చునట్లు

మే 07. మా సీనియర్ పాస్టర్ గారు తన జీవిత చరిత్రను విజయవంతముగా పూర్తి చేసే విషయములో

మే 08. ఈ నూతన ఆర్థిక సంవత్సరములో దేవుని నడిపింపు కొరకు

మే 09. బాధతో ఉన్న పాస్టర్ జాన్సీ కుటుంబమును దేవుడు ఆదిరంచునట్లు

మే 10. మా సువార్త ముద్రణా యంత్రము మరియు దానియొక్క అనుదిన కార్యక్రమముల కొరకు

మే 11. దేవుడు ఎ టి ఎ అక్రెడిటేషన్ కార్యక్రమములను ఆశీర్వదించునట్లు

మే 12. మా సంస్థయొక్క ఉద్యోగులమధ్య ఐక్యత మరియు సమాధానము కొరకు

మే 13. మా నెహెమ్యా బైబిల్ కళాశాల కార్యక్రమము జూన్ 01, 2024నకు ఏర్పాటుచేయడము జరిగినది దీని సఫలత కొరకు ప్రార్థించుము

మే 14 మా రెసిడెన్షియల్ మరియు సాయంకాల నెహెమ్యా బైబిల్ కళాశాల అకాడమిక్ సంవత్సరము 2024-2025నకుగాను తగిన విధ్యార్థుల ప్రవేశము విషయమై

మే 15. 2024-2025వ అకాడమిక్ సంవత్సరమునకుగాను మా సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాలకు నూతన విద్యార్థుల ప్రవేశము కొరకు

మే 16. ప్రపంచవ్యాప్తముగా రోగులు దీర్ఘకాలముగా వైద్యశాలలో ఉన్న వారికొరకు మరియు మరణకరమైన వ్యాధులకొరకు

మే 17. దేవుడు తనకు భయపడి మరియు ఘనపరచే నాయకులతో ఆయన దేశములను నింపునట్లు

మే 18. పరిచారకులు మరియు మిషనరీలకు వ్యతిరేకముగా జరుగుచున్న అన్యాయపు క్రియల ముగింపుకొరకు.

4వ పేజి తరువాయి భాగము

మన ప్రభువు పాపము చేసినవారిని విడిచిపెట్టలేదు, తన ప్రజలు విమోచన కొరకై వేడుకొన్నప్పుడు, యెషయా 54:7 నందు వాగ్దానము చేసిన ప్రకారముగా, నిమిషమాత్రము నేను నిన్ను విసర్జించితిని గొప్ప వాత్సల్యముతో నిన్ను సమకూర్చెదను, ప్రభువు విమోచకుని అనుగ్రహించాడు. ఇశ్రాయేలు ప్రజలు ప్రభువును వేడుకొన్నప్పుడు, ఆయన-ఒత్నియేలును రక్షకునిగా లేవనెత్తాడు. ఇతడు కాలేబు తమ్ముడైన కనజు యొక్క కుమారుడు. యెహోవా ఆత్మ అతనిమీదికి వచ్చెను గనుక అతడు ఇశ్రాయేలీయులకు న్యాయాధిపతియై యుద్ధమునకు బయలుదేరగా యెహోవా అరామ్నహరాయిము రాజైన కూషన్రిషాతా-యిమును అతని చేతికప్పగించెను, అతడు కూషన్రిషాతాయిమును జయించెను (న్యాయాధిపతులు 3:9,10). తత్ఫలితముగా దేశము 40 సంవత్సరములు సమాధానమును అనుభవించినది, అంతేకాకుండ ఏ విధముగా ప్రభువు ఆ సమయములో ఒత్నియేలును ఇశ్రాయేలీయులకు రక్షకునిగా నియమించాడో ప్రదర్శించబడినది.

## 3. గిద్యోను

ప్రస్తుతము, గిద్యోను గురించి మనము చూద్దాము, ఇశ్రాయేలీయులు యెహోవా దృష్టికి దోషులైనందున యెహోవా యేడేండ్లు వారిని మిద్యానీయుల కప్పగించెను (న్యాయాధిపతులు 6 : 1).

మిద్యానీయుల చెయ్యి ఇశ్రాయేలీయులమీద హెచ్చాయెను గనుక వారు మిద్యానీయులయెదుట నిలువలేక కొండలోనున్న వాగులను గుహలను దుర్గములను తమకు సిద్ధపరచుకొనిరి. ఇశ్రాయేలీయులు విత్తనములు విత్తిన తరువాత మిద్యానీయులును అమాలేకీయులును తూర్పునుండు వారును తమ పశువులను గుడారములను తీసికొని మిడతల దండంత విస్తారముగా వారిమీదికి వచ్చిరి (న్యాయాధిపతులు 6 : 2,4, 5). వారి నిరాశలో, వారు ప్రభువును వేడుకొన్నారు, ప్రవక్తను వారి దగ్గరికి పంపించుటచేత ఆయన వారి ప్రార్థనకు జవాబును ఇచ్చాడు. ఆ ప్రవక్త వారికి దేవుడు గతములో అణచివేత మరియు ఐగుప్తులో నుండి ఏ విధముగా విడిపించాడో జ్ఞాపకము చేశాడు. అమోరీయుల దేవతలకు భయపడవద్దని వారిని వేడుకొన్నాడు (న్యాయాధిపతులు 6 : 8-10).

ఆయన ప్రజలు దారి తప్పినప్పటికి కూడ, వారి కేక వారి రక్షణకొరకు దేవుడు ఏర్పరచబడిన ఒక వ్యక్తిని పంపునట్లు చేసినది.

మనము కూడ ప్రభువుయొక్క స్వరమును అనుసరించుటలో తీసుకొనవలసిన జాగ్రత్త విషయములో విఫలమయ్యాము. ఏది ఏమైనా, శ్రమ మనకు సంభవించినప్పుడు, మనము ఆయన కనికరము కొరకు ఆయనను వేడుకొందుము, ఆయన మనలను మన ఇబ్బందులనుండి విడిపించును.

ఇశ్రాయేలీయులను రక్షించుటకు, దేవుడు ఒక దూతను పంపించాడు, ఆ దూత అబీయెజ్రీయుడైన యోవాషునకు కలిగిన ఒఫ్రాలోని మస్తకివృక్షము క్రింద ప్రత్యక్షమయ్యెను. యెవాషు కుమారుడైన గిద్యోను మిద్యానీయులకు మరుగైయుండునట్లు గానుగ చాటున గోధుమలను దుళ్ళగొట్టుచుండెను. యెహోవా దూత అతనికి కనబడి పరాక్రమముగల బలాఢ్యుడా అని పిలిచెను. బదులుగా, గిద్యోను ఈ విధముగా ప్రశ్నించాడు-యెహోవా మాకు తోడైయుండినయెడల ఇదంతయు మాకేల సంభవించెను? ఈ విధముగా వారి పితరుల జీవితములలో జరిగిన అద్భుతముల విషయములో సందేహమును తెలియజేశాడు.

మిద్యానీయుల చేతిలో నుండి ఇశ్రాయేలీ-యులను నీవు రక్షించుదువని ప్రభువు గిద్యోనునకు నిశ్చయముగా చెప్పెను, గిద్యోను మోషే వలె ఆదియందు ఇష్టములేకుండ మరియు సాకులు చెప్పుచు ఉన్నప్పటికి ప్రభువు అతనితో అతడు చేయవలసిన పనిని తెలియజేశాడు- నేను నీకు తోడైయుందును గనుక ఒకే మనుష్యుని హతము చేసినట్లు మిద్యానీయులను నీవు హతముచేయుదువని సెలవిచ్చెను( న్యాయాధిపతులు 6 : 15-16).

గిద్యోను విశ్వసించుటకు ఇంకను ఇబ్బంది-పడి ప్రభువునుండి ఒక సూచనను అడిగాడు. అనేక సూచనలను చూచిన తరువాత, గిద్యోను మరియు అతని మనుష్యులు మిద్యానీయులకు వ్యతిరేకముగా యుద్ధము చేయుటకు ముందుకు వెళ్లారు

అతడు అనేకమంది సైనికులతో యుద్ధము చేసి విజయమును సాధించినట్లయితే ఇశ్రాయేలీయులు మహిమను వారికి తెచ్చుకొందురు అని ప్రభువు గిద్యోనును హెచ్చరించాడు. ప్రభువుయొక్క నడిపింపును అనుసరించి, గిద్యోను ప్రజలను పరీక్షించి 300 మందిని మాత్రమే ఉంచుకున్నాడు మిగిలినవారిని వారి గుడారములకు పంపించాడు (న్యాయాధిపతులు 7:8).

మిద్యానీయుల శిబిరము లోయలో దాగుకొని-యుండెను మరియు ఆ రాత్రి ప్రభువు క్రిందికి వెళ్లమని గిద్యోనుకు సూచించాడు మరియు విజయమును ఇస్తానని నిశ్చయముగా చెప్పాడు. మిద్యానీయులును అమాలేకీ-యులును తూర్పువారును లెక్కకు మిడతలవలె ఆ మైదానములో పరుండియుండిరి. వారి ఒంటెలు సముద్రతీరమందున్న యిసుక రేణువులవలె లెక్కలేనివై యుండెను (న్యాయాధిపతులు 7:12).

గిద్యోను ఇంకను భయపడుచుండగా, శత్రువులు చెప్పుకొనుచున్న దానిని వినమని దేవుడు చెప్పాడు అదేమనగా యవలరొట్టె ఒకటి మిద్యానీయుల దండులోనికి దొర్లి యొక గుడారమునకు వచ్చి దాని పడగొట్టి తల క్రిందు చేసినప్పుడు ఆ గుడారము పడిపోయెనని చెప్పెను (న్యాయాధిపతులు 7:10-13).

తన మనుష్యులను మూడు గుంపులుగా విభజించి, బూరలతోను, వట్టికుండలతోను మరియు దీపములతోను వారిని యుద్ధమునకు సిద్ధము చేశాడు. ఒకేసారి బూరలను ఊదుచు ఆ కుండలను పగులగొట్టి, వారు యెహోవా ఖడ్గము గిద్యోను ఖడ్గము అని కేకలువేసిరి (న్యాయాధిపతులు 7:20).


సంప్రదాయ ఆయుధాలు లేకపోయినప్పటికి, స్తుతులతో నిండిన కేకలు అద్భుతముతో కూడిన విజయమునకు నడిపించినది, శత్రువులు భయముతో పారిపోయారు మరియు ప్రభువు ఒకరిని ఒకరికి వ్యతిరేకముగా వారిని త్రిప్పాడు (న్యాయాధిపతులు 7 : 22). ఈ విజయము, ప్రభువునుండి ఒక బహుమానము, ఇశ్రాయేలీయులకు ఒక రక్షకునిగా గిద్యోనును నియమించినది, 40 సంవత్సరాల సమాధానమునకు మార్గదర్శిగా నిలిపినది.

తరువాయి భాగము 9వ పేజిలో

## నెహెమ్యా బైబిల్ కళాశాల

### గ్రాడ్యుయేషన్ కార్యక్రమము, 2023-2024

స్థలము : బి కె యన్ హాల్, పురసవాల్కమ్, చెన్నై-07.
తేది : జూన్ 01, 2024 (శనివారము)
సమయము: సాయంకాలము 5 గంటలకు



దాదాపు 50 మంది విద్యార్థులు వారి చదువులను ముగించుకొని మిషన్‌ఫీల్డులకు పంపబడబోవుచున్నారు.

మేము 2024-2025 అకాడమిక్ సంవత్సరమునకు తమిళ్ మరియు హిందీ కోర్సులకు 75 మంది విద్యార్థులను అక్కఅగా కలిగియున్నాము. దయచేసి ఈ మనవికొరకు ప్రార్థన చేయుము. రాబోవు 2024-2025వ అకాడమిక్ సంవత్సరమునకుగాను అడ్మిషన్లు జరుగుచున్నవి.

## ప్రధాన కార్యాలయములోని మా పరిచర్యల కొరకు దయచేసి ప్రార్థించుము

1. ప్రార్థన కార్యక్రమము - 24 గంటలు
2. బైబిల్ కోర్- బైబిల్ కరస్పాండెన్స్ కోర్సులు - ఇంగ్లీషు, తమిళ్ మరియు హింది
3. ప్రతిధ్వనించు పిలుపు - మాస పత్రికలు
   ఇంగ్లీషు, తమిళ్, మళయాళమ్, తెలుగు, హింది, కన్నడ, మరాఠి, గుజరాతి, బెంగాలి, ఒడియా, నేపాలి, అస్సామెసె, పంజాబి, ఉర్దు, సిన్హల మరియు ఆఫ్రికన్
4. నెహెమ్యా బైబిల్ కళాశాలలు ( మూడు కేంద్రాలు) ( సాయంకాల మరియు రెసిడెన్షియల్)
5. వేదాంత కరస్పాండెన్స్ కోర్సులు - ఇంగ్లీషు మరియు తమిళము
6. సువార్త భాగస్వాములు (పాస్టర్ల నెట్‌వర్క్)
7. శిక్షణ కార్యక్రమములు
8. క్రూసేడులు
9. సాహిత్యమును పంచుట మరియు దానిని కొనసాగించుట
10. సువార్త ముద్రణా యంత్రము - ప్రచురణలు
11. సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల - గ్రామ ఆంగ్ల ఉన్నత పాఠశాల
12. సండేస్కూల్స్ : ఆదివారము ఉదయము 8:30 మరియు సాయంకాలము 4 గంటలకు
13. తమిళ కార్యక్రమములు : ఆదివారము ఉదయము 8 మరియు 10 గంటలకు
14. హిందీ కార్యక్రమములు : ఆదివారము సాయంకాలము 4 గంటలకు
15. తెలుగు కార్యక్రమము : ఆదివారము సాయంకాలము 5 గంటలకు
16. ఇంగ్లీషు మరియు తమిళ కార్యక్రమము : ఆదివారము సాయంకాలము 6 గంటలకు
17. స్త్రీల ప్రార్థన : బుధవారము సాయంకాలము 5:30 గంటలకు
18. పురుషుల ప్రార్థన : శుక్రవారము సాయంకాలము 7 గంటలకు
19. శిష్యత్వపు సమావేశము : శనివారము సాయంకాలము 6 గంటలకు
20. గృహ కూడికలు : మంగళ మరియు గురువారము సాయంకాలము 6:30 గం.
21. ప్రత్యేక ప్రభువు బల్ల : ప్రతి నెలలో మొదటి ఆదివారము ఉదయము 6 గం.
22. పరిచారకుల పున:సమీక్ష సమావేశము : మొదటి శనివారము సాయంకాలము 5:30 గంటలకు
23. తలిదండ్రుల ప్రార్థన : మొదటి ఆదివారము సాయంకాలము 4 గంటలకు
24. రాత్రి పార్థన : రెండవ శుక్రవారము రాత్రి 9:30 గంటలకు
25. ఉపవాస ప్రార్థన : మూడవ శనివారము ఉదయము 9:30 గంటలకు
26. ప్రభువు బల్ల : రెండవ ఆదివారపు కార్యక్రమములు
27. యౌవనుల మరియు పిల్లల ప్రార్థన : ప్రతిరోజు రాత్రి 10 గంటలకు
28. ఉద్యోగస్థుల ధ్యానము : ప్రతిరోజు ఉదయము 9 గంటలకు
29. కార్యాలయము : ఉదయము 9 నుండి రాత్రి 9 వరకు (ఆదివారములు తప్ప)

## ప్రతిధ్వనించు పిలుపు యొక్క పోస్టల్ కోర్సులు

**భారతదేశములో ఉన్న అభ్యర్థులకు మాత్రమే**

### 1. బైబిల్‌కోర్

నూతనక్రైస్తవులకు మరియు క్రైస్తవేతరులకు పరిశుద్ధగ్రంథ సత్యములు అనే ప్రాథమిక సత్యములు అను దానిమీద వేము పోస్టల్ కోర్సును సమర్పించుచున్నాము. ఇంగ్లీషులో-57 పేజీలు, హింది-76 పేజీలు మరియు తమిళములో 96 పేజీలు కలవు. మీ కొరకు నూతన జీవము అనే టైటిల్ కలిగిన కోర్సు పుస్తకమును మీరు పొందుకుందురు. ఈ కోర్సు పూర్తయిన తరువాత, మీకు సర్టిఫికెట్ ఇవ్వబడుతుంది. ఖచ్చితమైన ఫీజు అంటు ఏమి లేదు. మీరు ఆశీర్వదించబడుదురు!

### 2. వేదాంత దూరవిద్య

అడ్వాన్స్‌డ్ దూర విద్య వేదాంత కరస్పాండెన్స్ కోర్సుగా పిలువబడి అందుబాటులో ఉన్నది. ఇది ఇంగ్లీషులో -537 పేజీలు మరియు తమిళములో -652 పేజీలు కలిగియున్నది. ఈ కోర్సు పాస్టర్లకు, సువార్తికులకు, క్రైస్తవ నాయకులకు మరియు సామాన్య ప్రజలకు అనగా దేవుని పరిచర్య చేయుటకు ఎవరైతే ఆశకలిగియున్నారో వారికి అందుబాటులో ఉన్నది! ఈ కోర్సునకుగాను 1,000 రూపాయలు తీసుకొనబడును. 149 అధ్యాయములతో 7 పుస్తకములు సరఫరా చేయబడతాయి. సర్టిఫికెట్ ఇన్ మినిస్ట్రీ అవార్డుగా ఇవ్వబడుతుంది. దేవుడు మిమ్ములను ఆశీర్వదించునుగాక!

మరిన్ని వివరములకు, మాకు వ్రాయండి.

**The Chairman, Nehemiah Bible College,**
Echo of His Call, Post Box 2957
CHEPAUK, CHENNAI - 600 005.
Ph.: (044) 2852 8282, 2852 9293, 2854 7766,
Cell : 98410 71852, 95661 31858
E.mail : biblecor@yahoo.co.in

## ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికను ఉచితముగా పొందు ఒక మంచి అవకాశము

మీ స్నేహితులు మరియు బంధువుల చిరునామాలను మీరు మాకు పోస్టు, ఉత్తరము, ఈ- మెయిల్, వాట్సాప్ లేక ఫోన్ ద్వార పంపగలిగినట్లయితే, మేము వారికి ఉచితముగా ప్రతినెల ప్రతిధ్వనించు పిలుపు మాస పత్రికను పంపిస్తాము.

## పన్ను మినహాయింపు

పేద మరియు అనాద పిల్లలకు ఉచిత విధ్యనందించుటకు, విధవరాండ్రకు, ఎటువంటి ఆధారంలేని అనేకమందికి ఆహారము, దుస్తులు మరియు నివాసంవంటి కనీస వసతులను అందించుచున్న మా ప్రేమపూర్వక పరిచర్యలో మీరును పాలుపంచుకోవచ్చు. ఈ పనిలో మాకు సహాయపడుటకుగాను మాకు విరాళాలు పంపదలచిన వ్యక్తి లేక సంస్థకు 80జి ఆదాయపు పన్ను చట్టంక్రింద పన్నుమినహాయింపు లభిస్తుంది. మీరు పంపిన విరాళాలకు అధికారిక రశీదు అందజేయబడుతుంది. “ECHO OF HIS CALL EDUCATIONAL TRUST” అను పేరుతో డి.డి. లేదా చెక్కును పంపగలరు.

| | | |
|---|---|---|
| Account Name | : | ECHO OF HIS CALL EDUCATIONAL TRUST |
| Account Number | : | 1023 2923 805 |
| Bank Name | : | STATE BANK OF INDIA |
| Branch | : | TRIPLICANE, CHENNAI - 600 005 |
| IFSC Code | : | SBIN 0000249 |
| SWIFT Code | : | SBI NIN BB 455 |



# దీన స్థితి నుండి ఉన్నత స్థితిలోనికి

# PIT TO PALACE

(పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారి జీవిత అనుభవములు)

చదువువాడు గ్రహించును గాక (మత్తయి 24:15)

## యేసుక్రీస్తు నిన్న, నేడు, నిరంతరము ఒక్కటే రీతిగా ఉన్నాడు.

నీ భారము యెహోవామీద మోపుము
ఆయనే నిన్ను ఆదుకొనును
- కీర్తన 55 : 22

1969వ సంవత్సరములో, క్రైస్తవ్యమునకు నేను మొదట్లో అయిష్టముగా ఉన్నప్పటికి, నేను ప్రభువైన యేసుతో జీవితమును మార్చిన సంఘటనను ఎదుర్కొన్నాను. ఈ అనుభవము నా రక్షణకు నడిపించినది, నాకు మరియు నా పాత స్నేహితులకు మధ్య చీలికను తీసుకొనివచ్చినది మరియు వారు నాకు హాని చేయుటకు ప్రయత్నించారు. ఏది ఏమైనా, నేను ఆయన కనుపాపవలె ప్రభువు నన్ను కాపాడాడు.

దేవుని నుండి అనేక వాగ్దానములతో, నేను 1971వ సంవత్సరములో చెన్నైకి వెళ్లాను. చెన్నైలో నా మొదటి రోజు సవాలుతో కూడుకొనినది. పరిచయము ఉన్న వారిని ఎవరిని నేను కనుగొనలేకపోయాను, ఈ పరిస్థితి నేను ఆ రాత్రి వీధులలో నా సమయమును గడుపునట్లు చేసినది. భయముతో నిండుకొని, నేను ఆ రాత్రంతయు మేలుకొనియున్నాను. తెల్లవారుజామున 2 గంటలకు, ఇద్దరు పోలీసు అధికారులు నా దగ్గరకు వచ్చి నా పరిస్థితిని గురించి విచారించారు. నేను నా కుటుంబము యొక్క చరిత్రను మరియు ఏ విధముగా ప్రభువైన యేసు నా జీవితమును మార్చివేశాడో వారికి తెలియజేశాడు. వారు నాయందు ఏ తప్పు కనుగొనలేక, ఆ రాత్రి వీధులలో ఎందుకు ఉన్నావని వారు నన్ను ప్రశ్నించారు. ఒక అధికారి పోలీసు స్టేషన్‌కు నన్ను తీసుకొనిపోవుటకు సలహా ఇచ్చాడు, అయితే మరొక అధికారి నేను గౌరవప్రదమైన కుటుంబమునుండి వచ్చినట్లు కనిపిస్తున్నానని గుర్తించాడు.

తరువాత, అతడు నా వైపు చూచి నాతో ఇట్లనెను, మాతో కూడ రమ్ము. పోలీసు స్టేషన్ వరకు వారు నా తోడు వచ్చారు మరియు ఇతర పోలీసు డిపార్టుమెంటు పనివారితో కలసి మోటారు వాహనాల షెడ్డులో నేను ఉండుటకు బసను సిద్ధము చేశారు. అతడు నా సౌకర్యము గురించి నిశ్చయతను కలుగజేసి ఈ విధముగా చెప్పాడు, ఉత్తమ జీవితమును వెదకు ఎవరికైనా ఇది సరియైన మరియు క్షేమకరమైన స్థలము. నీకు సహాయము చేయుటకు నాలో తెలియని ప్రేరేపణను నేను అనుభవించుచున్నాను. దీనికి గల ఆధారము ఏమిటో నేను ఎరుగను. అంతేకాకుండ అతడు నాతో ఒక పాము ప్రతి రాత్రి ఈ స్థలమునకు అనేక-సార్లు వస్తుంది. ఏది ఏమైనా, అది ఎవరిని ఎప్పుడు హాని-చేయలేదు, కాబట్టి చింతించ-



వలసిన అవసరములేదు. నీవు పామును ఎదుర్కొన్నట్లయితే, దయచేసి ఊరక నిలిచియుండుము. నిన్ను నడిపించు దైవిక శక్తి నిన్ను కాపాడును. ఈ పోలీసు అధికారితో మరల నేను ఎన్నడును మార్గములను దాటలేదు.

ఉదయము అవుచున్నప్పుడు, నేను గుంటలో చిక్కుకొనిపోయినట్లు భావించాను, పులిని ఎదుర్కొనుచున్నట్లు భయముతో ఉండిపోయాను. రాత్రి సమయములలో పాము తరచుగా ఈ స్థలమునకు వస్తుందని నేను జ్ఞాపకము చేసుకొని, నేను ఒక గ్లాసు నీరు తీసుకొని, ఈ విధముగా ప్రార్థించాను- యేసుక్రీస్తు రక్తములో విజయము అని చెప్పుచు నీటిని ఆ స్థలమంతట చల్లాను. విశేషముగా, కీటకములు లేక పాములు నేను ఉన్నంతకాలము ఆ స్థలములో ప్రవేశించలేదు, దానిని సురక్షితమైన స్వర్గముగా మార్చినది.

ఆ స్థలములో నేను ఉన్నంతకాలము అనేకమంది పోలీసు అధికారులతో స్నేహమును కల్పించుకున్నాను. వారు బాహాటముగా వారి ఇబ్బందుల విషయములో నా మీద నమ్మకముంచారు మరియు నా ప్రార్థనల ద్వార, అనేకమంది వారి సమస్యలకు పరిష్కారమును కనుగొని యేసుక్రీస్తును వారి స్వంత రక్షకునిగా కూడ కౌగలించుకున్నారు. ఆ స్థలములో దైవిక ప్రసన్నత ఉండినట్లు స్పష్టముగా కనబడినది, దాని ఫలితముగా, నేను ఎంతగానో గౌరవించబడ్డాను మరియు ఎంతో జాగ్రత్తగా చూడబడ్డాను వివరించలేని సంతోషము మరియు కాపుదలను అనుభవించాను.

తరువాత ప్రభువు నన్ను వేరే స్థలమునకు తీసుకొని వెళ్లి ఒక ఇంటిని బాడుగకు తీసుకొనుటకు నాకు సహాయమును చేశాడు. దేవుడు దయగలవాడు. మన ప్రభువైన దేవునియందు విశ్వాసముంచువారు ఏ కొదువ కలిగియుండలేదు. యేసుక్రీస్తు నిన్న నేడు మరియు నిరంతరము ఏకరీతిగా ఉన్నాడు. ఆయన మీ జీవితములో కూడ అసాధారణమైన అద్భుతములను చేస్తాడు.

ఎడారిలో నా ప్రయాణము నన్ను అలసటకు గురిచేసినను,
నేను ఆదరించు మరియు ఆశీర్వదించు నా ప్రియుని స్వరమును విందును
ఎత్తు సముద్రము నాకు వ్యతిరేకముగా లేచినను,
ప్రభువు నన్ను విడిపించి నాకు మార్గమును చూపించును
ఆయన నిశ్చయముగా విడిపించును మరియు నూతన బలమును అనుగ్రహించును,
నా శత్రువులందరిని ఓడించుటకు మరియు నాశనముచేయుటకు.

*******

6వ పేజి తరువాయి భాగము...

ఇబ్బందుల మధ్యలోనే, దేవుడిని స్తుతించుట మార్చు శక్తిని కలిగియున్నది మరియు బాధలను సంతోషముగా మార్చును.

రక్షకునిగా గిద్యోను పాత్ర దేవుడు తన ప్రజల మొఱ్ఱను వింటాడని ప్రదర్శించినది. గొప్ప ఇబ్బంది సమయములో, మన ప్రార్థనలు మనలను కాపాడి మరియు విడిపించుటకు రక్షకుని పంపించుటకు దేవుడిని కదిలించినది.

కన్నీళ్ల దు:ఖానికి తోడుగా ఉన్నప్పుడు, యెషయా 41:10 వంటి ఆదరణ కలిగించు వచనములవైపునకు తిరుగుము, అది ఈ విధముగా సెలవిచ్చుచున్నది-భయపడకుము నీకు తోడైయున్నాను మరియు యెషయా 43:4 నీవు నా దృష్టికి ప్రియుడవైనందున ఘనుడవైతివి. ఈ మాటలు ఓదార్పు మరియు ప్రేరేపణను కలిగిస్తాయి.

కొన్నిసార్లు మనము ఒంటరిగా ప్రయాణము చేయుచున్నప్పుడు, అసౌకర్యము మనలో ఏర్పడ-వచ్చును, అయితే మనము చింతించుచున్నప్పుడు, దేవుడు మనకు సహాయము చేయుటకు తోటి ప్రయాణికుడితో మాట్లాడతాడు, ఆ సమయములో, ఆ వ్యక్తి మన రక్షకుడు అవుతాడు.

వైద్యశాలలో, మేము ప్రవేశించిన సమయ-ములలో, దేవుడు తెలియని వైద్యులను మరియు నర్సులను ప్రేమతో మాకు సహాయము చేయుటకు పంపించును-ఈ వ్యక్తులు దేవుడు పంపిన రక్షకులు. మాలో అనేకులు మా జీవితములలో దేవుడు జోక్యము చేసుకోవడమును అనుభవించాము.

ప్రభువు మన కుడిప్రక్కన మన నీడగా ఉంటు మనకు కాపుదలను అనుగ్రహించును. నిజముగా ఆయనవైపునకు చూచువారు ప్రకాశించబడతారు. మన బలహీనతలు ఉన్నప్పటికి, వాటిని మనము గుర్తించి, దేవునితో సమాధానపడి మన మనస్సాక్షిని ధైర్యముగా ఉంచుకోవాలి.

మోషేకు ముందు ఉన్న యుగము మనస్సాక్షియుగముగా పరిగణించబడినది మరియు మోషే ద్వార దేవుడు ధర్మశాస్త్రమును మరియు ఆజ్ఞలను అనుగ్రహించి నీతితో కూడిన జీవితము జీవించుటకు తోడ్పడ్డాడు.

**ప్రస్తుతము యోనా కథను మనము పరిశీలిద్దాము**

## 4. యోనా

బైబిలులోని ప్రవక్తయైన యోనాను నీనెవె పట్టణమునకు వెళ్లమని మరియు వారి చెడుతనము విషయమై హెచ్చరించుమని దేవుడు సెలవిచ్చాడు. అవిధేయుడైన యోనా తర్షీషునకు వెళ్లుటకు ఓడను ఎక్కాడు, అది గొప్ప గాలి మరియు తుపాను వచ్చుటకు కారణమైనది.

యోనా యొక్క అవిధేయతను గుర్తించిన ఓడలోని మనుష్యులు అతనిని సముద్రములోనికి త్రోసివేశారు, అక్కడ అతనిని మ్రింగివేయుటకు దేవుడు తిమింగళమును పంపించాడు- ఈ తిమింగళము యోనాయొక్క రక్షకుడు అయ్యాడు. మూడు రోజుల తరువాత, చేప యోనాను నీనెవె యొక్క ఆరిన నేలమీద ఉమ్మివేసినది.

యోనా, తన తప్పును తెలుసుకొని, పాపమును విడిచిపెట్టమని ప్రజలకు బోధించాడు, అది వారు మారుమనస్సు పొందునట్లు చేసినది ఇట్లు అతను వారి రక్షకుడు అయ్యాడు.

ఇంతవరకు మనము చూచిన రక్షకులందరు ప్రజలను భక్తిహీనులైన అధికారుల క్రింద బాధలను అనుభవించిన ప్రజలను మరియు అవిధేయత కారణమున వాటికి సంబంధించిన ఫలితాలను అనుభవించిన ప్రజలను రక్షించారు.

ఈ రక్షకులు తుదకు మరణించి, పాతిపెట్టబడినప్పటికి, ప్రజలు నిరంతరము పాపము చేయుచునే ఉండిరి. తత్ఫలితముగా, దేవుడు తన కుమారుడైన యేసుక్రీస్తును మానవ రూపములో పంపించాడు, యేసు పాపములేనివాడై, సిలువను భరించి, కొరడాదెబ్బలను సహించి, తన రక్తమును కార్చి సిలువవేయబడి మన పాపములకొరకు తన ప్రాణమును పెట్టాడు. మూడవదినమున మరణమునుండి తిరిగిలేచి, మన మధ్యలో యేసు నివసించుచు, నడిపించుచు, సరిచేయుచు, మనము తప్పుచేసినప్పుడు కూడ మనలను కాపాడుచు మనము పరలోకమునకు వెళ్లేంతవరకు కాపాడుచున్నాడు. ఆయన సమాధి తెరవబడియున్నది, నిత్యజీవమును సూచించుచున్నది.

మన పొరపాట్లు ఉన్నప్పటికి, యేసుక్రీస్తు, మన రక్షకుడు, నడిపించును, సరిచేయును, మనలను కాపాడును, తన చిత్తము ప్రకారముగా నడిపించుచు మరియు మనము పరలోకమునకు వెళ్లు వరకు మనలను కాచుచు ఉన్నాడు.

ప్రియులైన చదువరులందరికి నేను ఒక ప్రాముఖ్యమైన వర్తమానమును తెలియజేయాలని కోరుకొనుచున్నాను. దేవునియొద్దకు రమ్ము అప్పుడు ఆయన మీ యొద్దకు వచ్చును.... (యాకోబు 4 : 8).

అంతేకాకుండ, ఆయనను ఎవరైతే నిజముగా అనుసరించుచు మరియు ఆయన ఆజ్ఞలను అనుసరించుచు ఉంటారో వారికొరకు ప్రాముఖ్యమైన ఆశీర్వాదములను బద్రపరచాడు. యేసు వారితో ఇట్లనెను- పునర్జననమందు మనుష్యకుమారుడు తన మహిమగల సింహాసనముమీద ఆసీనుడై యుండు-నప్పుడు నన్ను వెంబడించిన మీరును పండ్రెండు సింహాసనములమీద ఆసీనులై ఇశ్రాయేలు పండ్రెండు గోత్రములవారికి తీర్పుతీర్చుదురు (మత్తయి 19 : 28). ఈ విశేషమైన ఆశీర్వాదములను ఇంకెవరు పొందుకొందురు?

ఈ పాప ప్రపంచములో పాపములో జన్మించిన ప్రతి ఒక్కరు, పాపమునుండి పరిశుద్ధత-లోనికి మార్చు ఈ రక్షకుని నిజముగా అనుసరించాలి. ఆయనకొరకు పవిత్రమైన జీవితాలను జీవిద్దాము, భవిష్యత్తులో ఆయన పక్కన కూర్చొని తీర్పరులముగా సింహాసనములమీద కూర్చుంటాము అనే దర్శనము కలిగి జీవిద్దాము. ఈ అసాధారణమైన జీవితముకొరకు మనలను మనము ఆయనకు సమర్పించుకుందాము. మిమ్ములను పిలిచిన దేవుడు పరిశుద్ధుడైయున్నాడు, కాబట్టి సమస్త ప్రవర్తనయందు పరిశుద్ధులై యుండుడి (1పేతురు 1:15). నేను పరిశుద్ధుడనైయున్న ప్రకారము మీరును పరిశుద్ధులై యుండుడి (1 పేతురు 1:16).

ప్రభువు మిమ్ములను ఆశీర్వదించి మిమ్ము-లను నడిపించునుగాక. ఆమేన్!

*******


# WANTED

**PRINCIPAL & TEACHERS for**

**ST. PAUL'S MATRICULATION SCHOOL,**
**An *Echo of His Call* Institution**
**Vijayanagaram, Medavakkam, Chennai - 100.**

We need well qualified, experienced, dedicated, hard working and mission oriented Christians. We also need eligible students.

Apply with Bio-data to
E.mail: sam@echoofhiscall.org
WhatsApp: (+91) 98412 71858

# WANTED for

**NEHEMIAH BIBLE COLLEGE of ECHO OF HIS CALL, Chennai**
*** HINDI LANGUAGE ***
**ATA - Registered Candidate for Membership**

**DEAN (Residential):**

Hindi Theologian with M.Div. / M.Th. Degree & experience. Boarding, Lodging and Salary will be paid. We also need deserving Hindi students.

Eligible candidates may send bio--data to:
E.mail: sam@echoofhiscall.org
WhatsApp: (+91) 98412 71858

RNI.No.63655/95, Postal Regn.No.TN/CH/(C)/193/24-26 WPP.No.TN/PMG(CCR)/WPP-217/24-26

## Echo of His Call

**యూట్యూబ్**

దయచేసి సబ్‌స్క్రైబ్ చేయుము

మీకు సమయము దొరికినప్పుడు మా ప్రతిధ్వనించుపిలుపు యూట్యూబ్ చానల్‌ను చూచి సబ్‌స్క్రైబ్ చేయుము.

కృతజ్ఞతలు

- సంపాదకుడు.

## OUR BANK DETAILS:

### *1. Bank : State Bank of India*

Branch : Triplicane, Chennai-5
Name : S. Sam Selva Raj
A/C No. : 1023 2934 679
IFSC : SBIN 00 00 249
SWIFT CODE : SBI NIN BB 455

### *2. Bank : ICICI Bank*

Branch : Anna Salai, Chennai-6
Name : Echo of His Call
A/C No. : 6038 0502 2319
IFSC : ICIC 000 6038

### *3. Bank : State Bank of India*

(This Account is for Tax Exemption for Indians only )

Branch : Triplicane, Chennai-5
Name : Echo of His Call Educational Trust
A/C No. : 1023 2923 805
IFSC : SBIN 00 00 249

Google Pay: 98410 71858
PayPal : SAM SELVA RAJ

*****

E.mail : sam@echoofhiscall.org

## ప్రతిధ్వనించు పిలుపు

**16 భాషలలో మాసపత్రికలు, బైబిల్ కళాశాలలు, పోస్టల్‌కోర్సులు, సంఘస్థాపన, గ్రామ ఆంగ్ల ఉన్నత పాఠశాల, సువార్త ముద్రణాయంత్రము, క్రూసేడులు, సదస్సులు, సామాజికసేవలు మొదలగునవి.**

**సంవత్సరపుకాలపు చందా : రూ॥ 100/-     జీవితకాలపు చందా : రూ॥ 2000/-**

ప్రతిధ్వనించు పిలుపు పలురకముల కార్యక్రమాలు మీవంటి దేవుని బిడ్డలు ధారాళముగా పంపిన విరాళములు మరియు స్వేచ్ఛ అర్పణలతో కొనసాగించబడుచున్నది. ప్రతిధ్వనించు పిలుపునకు మరియు దాని కార్యక్రమములకు ప్రభువు మిమ్ము‌ను నడిపించిన విధముగా మీరు సహాయము చేయవచ్చు. సువార్త అందని ప్రదేశములకు సువార్త అందించుటకు మరియు సంఘములను స్థాపించుటకు మేము మీ సహాయమును కోరుచున్నాము.

ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక క్రమంతప్పకుండా పొందుకోవాలంటే మాకు వ్రాయండి మీరు మీ చిరునామా, ఈ-మెయిల్ మార్చినప్పుడెల్లా పాత మరియు క్రొత్త చిరునామాలు మాకు తెలియజేయండి.

16 భాషలలోని ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక మా వెబ్‌సైట్‌లలో కూడ అందుబాటులో ఉన్నది. మీరు అందులోనికి వెళ్ళి చదువగలరు మరియు డౌన్‌లోడ్ చేసుకొని చదివి ఆశీర్వాదము పొందగలరు.

మీ ఉత్తరములు, ప్రార్థనామనవులు మరియు మీ ఆర్థిక సహాయములు (మనియార్డర్స్, చెక్స్ లేక డిమాండ్ డ్రాఫ్ట్స్, నెఫ్ట్, పే పాల్ ( శ్యామ్ సెల్వ రాజ్, sam@echoofhiscall.org ) ఫోన్‌పే (98410 71858), గూగుల్‌పే (98410 71858), వెస్టరన్ యూనియన్, మనిగ్రామ్, మొదలగునవి) దయచేసి ప్రతిధ్వనించుపిలుపు అను క్రింది చిరునామాకు పంపించగలరు.

దయచేసి మీ ల్యాండ్‌ఫోన్ / సెల్‌ఫోన్ సంఖ్యలను మరియు ఈ-మెయిల్ చిరునామాలను నవీకరణ కొరకు పంపించుము.

Our address :

**ECHO OF HIS CALL**

10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA
PH: (+91-44) 2852 8282, 2852 9293, 2854 7766/ Cell: (+91) 98410 71852, 95661 31858 / E.mails: sam@echoofhiscall.org / biblecor@yahoo.co.in
Websites: www.echoofhiscall.org / www.stpaulsmatriculation.com

**YOU CAN SEND YOUR DONATION ONLINE ALSO**

Regd. with the RNI under No . 63655/95
Licenced to post without pre-payment
Postal Regn. No. TN/CH (C) /193/24-26
Licence No. WPP. No. TN/PMG (CCR)/WPP-217/24-26
Date of Publication: First week of every month
Date of Posting : 5th & 6th of every month Posted at
"Egmore RMS / 1 Patrika Channel"
on 6th APRIL, 2024
If un-delivered please return to:
ECHO OF HIS CALL (TELUGU)
P.O. Box No. 2957, Chepauk, Chennai - 600 005, INDIA.
Phone: (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766

*JESUS LOVES YOU!*

To

*GOD BLESS YOU!*

Owned and published by **S. Sam Selva Raj** from New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005 and printed by **S. Sam Selva Raj** at **Echo of His Call Printers,** New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005. Editor: **S. Sam Selva Raj.**